RNI-TELTEL/2017/72695

21 జూన్ 2023

# శుభ తెలంగాణ

బుధవారం | మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 6, సంచిక :106

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.


# విద్యతోనే వికాసం... ఆనందం

## మీ దయ ఉంటే మళ్లీ ఎమ్మెల్యేగా గెలుస్తా: ప్రజలతో కేటీఆర్

ఎల్లారెడ్డిపేటలో పాఠశాల సముదాయ భవనాలను ప్రారంభించిన కేటీఆర్

అమెరికాలో ఎక్కడకు వెళ్లినా తెలుగు వారు కలుస్తుంటారన్న మంత్రి

తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో చదివి అమెరికాలో ఉద్యోగం చేస్తున్నారని వ్యాఖ్య



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో రూ.8.5 కోట్లతో అభివృద్ధి చేసిన విద్యా క్యాంపస్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. విద్యతోనే వికాసం ఆనందం అని ఆయన అన్నారు. మంచి చదువు కుంటే ఎవరూ పైరవీలు అవసరం లేదని మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఒక్కతరం చదువు కుంటే ఆ కుటుంబం ఎప్పటికీ బాగుంటుందని, వ్యవస్థ లోపాలు ఎప్పటికీ ఉంటాయని, అన్నింటినీ భూతద్దంలో చూడవద్దని ఆయన అన్నారు. సరిగ్గా 9 ఏళ్ల మన బడి ఎలా ఉండే ఇప్పుడు ఎలా ఉందని, అనాడు కరెంట్ ఎలా ఉండే, సాగునీరు ఎలా ఉండే ఇప్పుడు ఎలా ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఆలోచన, చిత్తశుద్ధి ఎలా ఉంది అనేది ముఖ్యమని, 3,416 తండాలను గ్రామ పంచాయితీలుగా చేశామని ఆయన అన్నారు. ఉచిత కరెంట్, రైతు బీమా, రైతు బంధు, 9 ఏళ్ల క్రితం ఉన్నాయా అని ఆయన ప్రశ్నించారు. ప్రజలు అగం కావద్దు, ఎవడో వచ్చి ఉపన్యాసాలు ఇవ్వగానే తొందర పడవద్దని, మేము ఖర్చు పెట్టే డబ్బులు ప్రజలదే మా పైసలు కాదు. అందుకే జాగ్రత్తగా ఖర్చు చేస్తున్నామని ఆయన అన్నారు. నేను కారులో వస్తుంటే ఇద్దరు ముగ్గురు పొరగల్లు వచ్చి అడ్డం వస్తారు ఏమీ అవుతుంది.. డ్రామాలు వద్దు.. మా కంటే 55 ఎండ్ల నుండి ఉన్నవారు ఏం చేశారని ఆయన మండిపడ్డారు. మా లెక్క ప్రకారం మేము ముందు పోతమని, ఇక్కడ ఎంపీ వలన అర పైసా ఖర్చు చేశాడా అని ఆయన అన్నారు.మీ ఎంపీకి చేతనైతే మేము ఒక్క బడి కడితే మీరు రెండు కట్టమనండని సవాల్ విసిరారు. మేము ఏది చేసినా కాళ్లకు అడ్డడం పడడం.. కొంత మంది పోలీసులతో అడ్డం పెట్టుకుంటున్నారని వ్యాఖ్యానించడం, నేను మాత్రం పోలీస్ లను అడ్డం పెట్టుకొను, నేను ప్రజల మధ్యలో ఉండే వాడిని, నాకు ప్రజలు ముఖ్యమని మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజలు

వివరాలు 2లో..

వ్యవస్థలో లోపాలుంటయ్..

భూతద్దంలో చూడొద్దు

నేను కార్లవస్తుంటే ముగ్గురు పోరలు అడ్డమచ్చిండ్రు

డ్రామాలొద్దు.. 55 ఏండ్లు సర్కార్ల ఉన్నోళ్లు ఏం చేసిండ్రు

నేను పోలీసులను అడ్డం పెట్టుకోను.. ప్రజంల మధ్యలోనే ఉంటా

ప్రతిపక్షాలకు పని, పాట లేదు..ప్రజలెవరూ ఆగం కావొద్దు

ఎల్లారెడ్డిపేటలో ఐటీ, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి కేటీఆర్

## పాకిస్తాన్ క్రికెట్‌లో సంక్షోభం

చైర్మన్ రేసు నుంచి తప్పుకున్న నజం సేథీ



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** పాకిస్తాన్ క్రికెట్ బోర్డులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రస్తుత పీసీబీ తాత్కాలిక చీఫ్ నజం సేథీ.. తదుపరి ఛైర్మన్ రేసు నుంచి తప్పుకున్నాడు. ఈ విషయాన్ని స్వయంగా ఆయనే ట్వీటర్ ద్వారా వెల్లడించా రు. తదుపరి చీఫ్‌గా ఆయనే ఎన్నిక అవుతారని భావిస్తున్న తరుణంలో రేస్ నుంచి తప్పుకోవడం ఎవరికీ అంతుపట్టడం లేదు. ఈ నిర్ణయం రాజకీయ శక్తుల ప్రమేయం ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. తాను బోర్డులో శాశ్వత స్థానాన్ని

వివరాలు 2లో..

## రంగు పడుద్ది..

ఆ గుడ్లపై తెలంగాణ సర్కార్ ప్రత్యేక ముద్ర



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** చిన్నారులు, గర్భిణులకు పౌష్టికాహారం అందిం చేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. అంగన్‌వాడీల్లో పోషకాహార కిట్‌లను అందజేస్తుంది. మధ్యాహ్న భోజనం, గుడ్లు కూడా అందిస్తున్నారు. కాగా.. అవినీతి, అక్రమాలకు చెక్ పెట్టేందుకు తెలంగాణ సర్కార్ నిత్యం వినూత్నమైన

వివరాలు 2లో..

## హద్దు మీరుతుండ్రు

మహిళా ప్రజాప్రతినిధులకు వేధింపులు

నిందితుల్లో అధికార పార్టీ ఎమ్మెల్యేలు

మొన్న తాటికొండ రాజయ్యపై సర్పంచ్ ఆరోపణ

దుర్గం చిన్నయ్యకు వ్యతిరేకంగా శేజల్ ఆందోళన

తాజాగా హైదరాబాద్ లో ఎమ్మెల్యేపై కార్పొరేటర్ ఫిర్యాదు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** బంగారు తెలంగాణలో మహిళలకు రక్షణ కరువైంది. ప్రజాప్రతి నిధులు, ఔత్సాహిక పారిశ్రా మిక వేత్తలకు లైంగిక వేధింపులు పెరిగిపోయా యి. ముఖ్యంగా అధికార పార్టీ ఎమ్మెల్యేలే లైంగిక వేధింపులు ఎదుర్కొనే వారిలో ఎక్కువగా ఉంటు న్నారు.

వివరాలు 2లో..

## జూపల్లి, పొంగులేటిని కలవనున్న రేవంత్ రెడ్డి

నేడు మధ్యాహ్నం వారితో సమావేశం కానున్న కాంగ్రెస్ అధ్యక్షుడు

వారిద్దరినీ పార్టీలోకి ఆహ్వానించనున్నట్లుగా సమాచారం

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి సన్నిహిత ఎమ్మెల్యేలతోను రేవంత్ భేటీ!



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెన్షన్ కు గురైన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావులను కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బుధవారం కలవనున్నారు. నేడు మధ్యాహ్నం వారితో సమావే శమై, పార్టీలోకి ఆహ్వానిం చనున్నట్లుగా తెలుస్తోంది. ఇదే సమయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి సన్నిహిత ఎమ్మెల్యేలతోను రేవంత్ భేటీ కానున్నారు.

వివరాలు 2లో..

## విద్య ప్రసాదించిన ఐఐటీకి రూ.315 కోట్ల విరాళం

టెక్నాలజీ రంగ నిపుణుడు నందన్ నీలేకని నిర్ణయం

ఐఐటీ బాంబేకి భారీ విరాళం ఇస్తున్నట్టు ప్రకటన

గతంలోనూ రూ.85 కోట్ల విరాళం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ప్రముఖ పారిశ్రామికవేత్త, ఐటీ రంగ నిపుణుడు, ఆధార్ రూపకర్త నందన్ నీలేకని దాతృత్వంలో కొత్త రికార్డు నమోదు చేశారు. తన పూర్వ విద్యా సంస్థ

వివరాలు 2లో..

## పార్టీ పెద్దలను కలుస్తూ ఢిల్లీలో బండి సంజయ్ బిజీబిజీ

పార్టీ అగ్రనేతలతో బండి సంజయ్ వరుస సమావేశం

తెలంగాణలో తాజా రాజకీయ పరిస్థితులు, పరిణామాలపై చర్చ

తెలంగాణలో పార్టీ అగ్రనేతల పర్యటనలపై కూడా చర్చలు!



వివరాలు 2లో..

## ఒకే డాక్టర్ పేరుపై 83 ఆసుపత్రుల రిజిస్ట్రేషన్.. యూపీలో వెలుగులోకి స్కామ్



- వైద్యుల పేరిట, ఇతరులు ఆసుపత్రుల నిర్వహణ
- ఆన్ లైన్ రెన్యువల్ విధానంతో బయటపడిన వ్యవహారం
- 15 మంది వైద్యుల పేరిట 449 ఆసుపత్రులు, క్లినిక్ లు, ల్యాబ్ లు

వివరాలు 2లో..

## పూరీలో అంగరంగ వైభవంగా జగన్నాథుడి రథయాత్ర

- సాగర తీర పట్టణంలో ఘనంగా ప్రారంభం
- సుమారు 10 లక్షల మంది భక్తుల రాక
- శుభాకాంక్షలు చెప్పిన ప్రధాని, కేంద్ర హోంమంత్రి, ఒడిశా సీఎం
- ఢిల్లీలోని జగన్నాథ మందిరంలో రాష్ట్రపతి ప్రార్థనలు



వివరాలు 2లో..

## రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో భారత్ ది తటస్థ వైఖరి కాదు

రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో ఎటువైపు ఉన్నామో చెప్పిన ప్రధాని మోదీ!

- తాము శాంతి వైపు నిలబడుతున్నామని వ్యాఖ్య
- చర్చల ద్వారా వివాదాలను పరిష్కరించుకోవాలని, యుద్ధంతో కాదని హితవు
- సమస్య పరిష్కారానికి భారత్ తాను చేయగలిగినదంతా చేస్తోందని వెల్లడి



వివరాలు 2లో..

# పార్టీ పెద్దలను కలుస్తూ ఢిల్లీలో బండి సంజయ్ బిజీబిజీ

హైదరాబాద్ :బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఢిల్లీలో బిజీ బిజీగా ఉన్నారు. దేశ రాజధానిలో పార్టీ అగ్రనేతలతో వరుసగా సమావేశమవుతు న్నారు. తెలంగాణలో తాజా రాజకీయ పరిస్థితులు, పరిణామాలపై పార్టీ అగ్రనేతలతో చర్చలు జరుపుతున్నారు. అదే సమయంలో తెలంగాణలో పార్టీ అగ్రనేతల పర్యటనల పైన కూడా వారితో చర్చిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి.బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఈ నెల 25న తెలంగాణకు రానున్నారు. ఈ నెలాఖరున కేంద్రమంత్రి అమిత్ షా సభ ఏర్పాటుకు రాష్ట్ర నేతలు కసరత్తు చేస్తున్నారు. ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలతో బిజీగా ఉండనున్నారు. విదేశీ పర్యటనల అనంతరం మోదీ తెలంగాణ పర్యటనను కూడా ఖరారు చేయవచ్చు.

**విద్యార్థి మృతి.. సంజయ్ ట్వీట్**

ఇదిలా ఉండగా, తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెంలో ఆరో తరగతి విద్యార్థి ధనుష్ మృతి చెందాడు. ఈ ఘటనపై బండి సంజయ్ ట్వీట్ చేశారు. 'తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెంలో 6వ తరగతి విద్యార్థి ఇనుగాల ధనుష్ దుర్మరణం దిగ్భ్రాంతికరం. బాధిత కుటుంబానికి ప్రగాఢ సంతాపం, సానుభూతి వ్యక్తం చేస్తున్నాను. స్కూల్ లో చదువుకుంటున్న విద్యార్థిని దశాబ్ది ఉత్సవాలకు తీసుకొచ్చిన ప్రభుత్వమే ఈ మృతికి బాధ్యత వహించాలి. తక్షణమే బాధిత కుటుంబానికి పరిహారం చెల్లించాలి.ప్రజల ఉసురు పోసుకునేందుకే బీఆర్ఎస్ సర్కార్ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తోందా? ఈ ఉత్సవాల్లో పాల్గొనేలా ప్రభుత్వ యంత్రాగంపై ఒత్తిడి తెస్తున్న ఈ సర్కార్ విద్యార్థులను సైతం బలవంత పెట్టడం దారుణం. ఉజ్వల భవిష్యత్తు ఉన్న చిన్నారి విగతజీవిగా మారడానికి కారణమెవరు? ఆ తల్లితండ్రుల బాధను ఎవరు తీరుస్తారు? ఏం చెప్పి వారిని ఓదారుస్తారు..? గతంలో ఖమ్మం బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాల్లో అగ్ని ప్రమాదం చోటుచేసుకొని కొందరు మృతి చెందారు.. వనపర్తి జిల్లాలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో కళ్యాణలక్ష్మీ చెక్కు తీసుకునేందుకు వచ్చిన మరో వృద్ధురాలిని రోజంతా వెయిట్ చేయించి ఆమె మృతికి కారణమయ్యారు.. ఇప్పుడు దశాబ్ది ఉత్సవాల్లో 6వ తరగతి చిన్నారి దుర్మరణం పాలయ్యాడు.. ప్రజల ప్రాణాలు తీసేందుకే మీ సమ్మేళనాలు, ఉత్సవాలు, వేడుకలా..?' అంటూ ఘాటుగా స్పందించారు.

# హద్దు మీరుతుండ్రు మహిళా ప్రజాప్రతినిధులకు వేధింపులు

- మొదటి పేజి తరువాయి

తాజాగా హైదరాబాద్ పరిధిలోని ఓ ఎమ్మెల్యే జీహెచ్ఎంసీ మహిళా కార్పొరేటర్ ను వేధింపులకు గురి చేయడం చర్చనీయాంశమైంది. ఆమెతో కలిసి కొంత కాలంగా అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. ఇటీవల ఎమ్మెల్యే ఆమె పర్సనల్ నంబర్ కు కాల్ చేసి 'తిన్నవా.. అర్ధరాత్రి వరకు తినక పోతే ఆరోగ్యం ఏమవుతుంది..?'అంటూ ప్రశ్నించడం మొదలు పెట్టాడు. అంతటితో ఆగక ఆమెతో వ్యక్తిగత విషయాలను షేర్ చేసుకుంటూ అసభ్యంగా మాట్లాడటంతో ఆ కార్పొరేటర్ కంగుతిన్నారు. తన సెల్ ఫోన్లో ఎమ్మెల్యే సంభాషణను రికార్డు చేసిన కార్పొరేటర్ విషయాన్ని బీఆర్ఎస్ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. విషయం బయటకి పొక్కనీయ్యకుండా చూడాలంటూ సదరు కార్పొరేటర్ ను గులాబీ పార్టీ అధిష్టానం కోరినట్టు తెలిసింది. ఈ మేరకు ఎమ్మెల్యేపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్యపైనా గతంలో లైంగిక వేధింపులపై ఆరోపణలు వచ్చాయి. ధర్మసాగర్ మండలం జానకీపురం సర్పంచ్ నవ్య బహిరంగంగా మీడియా ముందు చేసిన ఆరోపణలు చర్చనీయాంశమయ్యాయి. గ్రామాభివృద్ధి కావాలంటే ఎమ్మెల్యే రాజయ్య చెప్పినట్టు చేయాలని ఆయన అనుచరులు ఒత్తిడి తెస్తున్నారని వాపోయారు. తనను లైంగికంగా వేధిస్తున్నారంటూ కన్నీరు పెట్టుకున్నారు. దీనిపై స్పందించిన తాటికొండ రాజయ్య నేరుగా నవ్య ఇంటికి వెళ్లి ఆమెకు క్షమాపణలు చెప్పారు. తాను చేసిన ఆరోపణలన్నీ నిజమేనంటూ నవ్య తన వాయిస్ తగ్గించలేదు. ఈ విషయాన్ని సీఎం కేసీఆర్, కేటీఆర్ కు వివరిస్తానని చెప్పడం విశేషం.

తనను బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వేధిస్తున్నారని ఆరిజిన్ డెయిరీ సీఈవో బొడపాటి శేజల్ ఆరోపిస్తున్నారు. ఆయన లైంగికంగా వేధించారంటూ ఆందోళన చేపట్టారు. ఏకంగా ఢిల్లీలోని తెలంగాణ భవన్ వద్ద, బీఆర్ఎస్ ఆఫీసు వద్ద, జంతర్ మంతర్ దగ్గర ధర్నాకు దిగారు. జాతీయ మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేశారు. తమను స్థానికంగా వ్యాపారం చేసుకోనివ్వడం లేదని, అర్ధరాత్రి పూట తన క్వార్టర్ కు పిలిచి నానా దుర్భాషలాడారని, విషయాన్ని ప్రశ్నిస్తే తనపై తప్పుడు కేసులు నమోదు చేయించారని శేజల్ కన్నీరు పెట్టుకుంటున్నారు. ఆమె ఢిల్లీలోనే ఉండి ఆందోళన కొనసాగిస్తూనే ఉన్నారు.

**గులాబీ అధినేత ఉదాసీనత**

మహిళల రక్షణ కోసం అనేక చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పుకొంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వం సొంత పార్టీ ఎమ్మెల్యేల విషయంలో ఉదాసీనంగా వ్యవహరిస్తోందన్న విమర్శలున్నాయి. మహిళల కోసం షీ టీమ్ లను ఏర్పాటు చేసిన సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ ఆడబిడ్డల వైపు అసభ్యంగా చూసిన వారి గుడ్లు పీకేస్తామంటూ చేసిన కామెంట్స్ ప్రస్తుతం చర్చనీయాంశమయ్యాయి. సొంత పార్టీ ఎమ్మెల్యేల తీరుపై బహిరంగంగా ఆందోళనలు జరిగినా బీఆర్ఎస్ పెద్దలు ఏమీ పట్టనట్టుగా వ్యవహరించడం గమనార్హం.

## పాకిస్తాన్ క్రికెట్‌లో సంక్షోభం

- మొదటి పేజి తరువాయి

కోరుకోవడం లేదన్న నజం సేథీ.. తాను పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ అధ్యక్షుడు అసిఫ్ జర్దారీ, ప్రధాని షహబాజ్ షరీఫ్ మధ్య వివాదాలకు కారణం కాకూడదని వెల్లడించారు. "అందరికీ నమస్కారం.. అసీఫ్ జర్దారీ, షహబాజ్ షరీఫ్‌ల మధ్య వివాదానికి నేను కారణం కాకూడదని అనుకుంటున్నా. అందువల్ల నేను ఛైర్మన్ రేసు నుంచి తప్పుకుంటున్నా. ఇలాంటి అస్థిరత, అనిశ్చితి పీసీబీకి మంచిది కాదు..' అంటూ సోమవారం రాత్రి ట్వీట్ చేశారు. జూన్ 21తో సేథీ పదవీ కాలం ముగియనుంది.

## విద్యతోనే వికాసం... ఆనందం

- మొదటి పేజి తరువాయి

మళ్ళీ ఎమ్మెల్యే గా సేవ చేస్తానని, రాష్ట్రంలో 26 వేల పాఠశాలను విడుతల వారీగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రతి పక్షాలకు పని పాట లేదు..రెండు అంశాలు పట్టుకొని తిరుగుతారని, అన్నింటిలో సిరిసిల్ల ముందజలో ఉంద న్నారు. అలాగే విద్యలో జిల్లా అగ్రగామిగా నిలబడాలని, పిల్లలో కులం మతం అనే భావన రావద్దన్నారు. విద్య అంశం ఒక్కటే కాదని, సమాజం పై పాఠ్యాంశాలు చేర్చాలన్నారు. బాలికల కోసం సెల్ఫ్ డిఫెన్స్ అనేది అన్ని పాఠశాలలో ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు.

# రంగు పడుద్ది..

- మొదటి పేజి తరువాయి

కార్యక్రమాలు చేపడుతోంది. అయితే.. అంగన్వాడీ కేంద్రా లకు చేరాల్సిన గుడ్లు దారిమళ్లుతున్నాయంటూ ఆరోపణ లు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అంగన్వాడీలో పంచుతున్న గుడ్లు పక్కదారి పట్టకుండా ఉండేందుకు రంగుల ముద్రలు వేయాలని నిర్ణయించింది సర్కార్. గుడ్లు పక్కదారి పట్టకుండా రంగుల స్టాంపులు వేయాలని నిర్ణయించారు. జోన్ నంబర్‌తో కూడిన గుడ్లకు ఆకుపచ్చ, నీలం, ఎరుపు రంగులు వేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ గుడ్లకు నెలకు మూడుసార్లు రంగులు వేసి పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా ఐదు మండలాల్లో కాంట్రాక్టర్లకు బాధ్యతలు అప్పగించారు. మొదటి 10 రోజులలో నెమలి నీలం, రెండవ 10 రోజులలో ఎరుపు, మూడవ 10 రోజులలో ఆకుపచ్చ రంగు. ఇది గుడ్డు బరువు, ఎత్తు మరియు పొడవుకు సంబంధించి స్పష్టమైన నియమాలను నిర్దేశిస్తుంది. అగ్మార్క్ నిబంధనల ప్రకారం గుడ్డు బరువు 45 నుంచి 52 గ్రాములు ఉండాలని స్పష్టం చేశారు. 10 గుడ్లను ఒక యూనిట్‌గా పరిగణిస్తే వాటి బరువు 450 గ్రాముల నుంచి 525 గ్రాముల వరకు ఉండాలి. గుడ్డులోని తెల్లసొ న పగలకుండా చూసుకోవాలని సూచించారు. గుడ్డు 16 మి.మీ వ్యాసం, 3 మి.మీ ఎత్తు ఉండాలని స్పష్టం చేశారు. గుడ్లు సరఫరా చేసే కంపెనీ గోదాముల్లో గుడ్ల నాణ్యత కోసం ల్యాబ్ ఉండాలి. పంపిణీ ప్రోటోకాల్‌కు అనుగుణంగా ఎప్పటికప్పుడు రిజిస్టర్‌ను నిర్వహించాలని సిఫార్సు చేయబడింది. తక్కువ బరువు, నాణ్యత లేని గుడ్లు సరఫరా చేసే ఏజెన్సీ టెండర్లను రద్దు చేస్తామని ప్రభుత్వం హెచ్చరించింది.

# బీజేపీ నుంచి వారిద్దరు ఔట్.. నిజమెంత?





ఇప్పటివరకు షాకులు ఇవ్వటమే తప్పించి షాకులు తినని కమలనాథులకు కొత్త తరహా అనుభవం ఎదురుకానుందా? ఒకప్పుడు పార్టీ హైప్ కు కారణమైనోళ్లే.. ఇప్పుడు కరెంటు షాక్ కొట్టి.. దిమ్మ తిరిగేలా చేయనున్నారా? అన్నదిప్పుడు ప్రశ్నలుగా మారాయి. గతంలో ఎప్పుడూ చోటు చేసుకోని పరిణామాలు తెలంగాణ బీజేపీలో చోటు చేసుకుంటున్నాయి.ర రాష్ట్ర అధ్యక్షుడిని మార్చే ఆలోచనలో అధినాయకత్వం ఉందని.. కొత్త వారికి పగ్గాలు ఇవ్వబోతున్నారని.. పార్టీని ప్రక్షాళన చేసే దిశగా అడుగులు పడుతున్నాయని.. ఇలాంటి బోలెండత ప్రచారం సాగుతోంది.అయితే.. ఇదంతా కూడా ఈటల పుణ్యమే అన్న మాట వినిపిస్తోంది. బీజేపీ నేతల వాదన ప్రకారం.. పార్టీలో గుర్తింపు లేనట్లుగా ఈటల ఫీల్ అవుతున్నారని.. అందుకే తన ఉనికిని చాటుకునేందుకు ఆయన నానా రచ్చ చేస్తున్నట్లుగా చెబుతున్నారు. ఇటీవల కాలంలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో కేసీఆర్ ను.. ఆయన కుటుంబాన్ని తీవ్రంగా వ్యతిరేకించే పార్టీలో ఉండాలన్న ఆలోచన ఈటల.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మనసులో ఉందంటున్నారు.

కర్ణాటకలో బీజేపీ ఓటమి.. కేసీఆర్ కుటుంబంపై పెట్టిన కేసుల్లో కదలిక లేని నేపథ్యంలో.. బీజేపీలో ఉండటంపై ఈటల.. కోమటిరెడ్డి ఆలోచనల్లో మార్పులు వస్తున్నట్లుగా చెబుతున్నారు. ఈ అంశంపై క్యాడర్ నుంచి వస్తున్న ఒత్తిళ్ల నేపథ్యంలో ఉమ్మడి నిర్ణయాన్ని తీసుకునేందుకు ఇటీవల కాలంలో తరచూ వారిద్దరు భేటీ అవుతున్నట్లు చెబుతున్నారు.తాజాగా వారి భేటీ కమలనాథుల్లో కొత్త చర్చగా మారింది. ఈ ఇద్దరు నేతల భేటీలకు మొదట్లో పెద్దగా ప్రాధాన్యత ఇవ్వనప్పటికీ.. ఇటీవల కాలంలో పార్టీకి సంబంధించిన పలు అంశాలు లీకులు కావటంపై అధినాయకత్వం స్పెషల్ ఫోకస్ పెట్టినట్లుగా తెలుస్తోంది. ఈ క్రమంలోనే కొత్త పరిణామాల్ని గుర్తించినట్లుగా చెబుతున్నారు. విశ్వసనీయ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం.. కాంగ్రెస్ లోకి వెళ్లేందుకు ఈ ఇద్దరు నేతలు ప్లానింగ్ చేస్తున్నారని.. త్వరలో ఆ సీన్ తెర మీదకు రానున్నట్లు చెబుతున్నారు. అయితే.. ఇదంతా బీజేపీలోని ఒక వర్గం చేస్తున్న ప్రచారంగా ఈటల సన్నిహితులు వ్యాఖ్యానిస్తున్నారు. మొత్తంగా చూస్తే.. బీజేపీకి ఈటల.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు కరెంటు షాక్ ఇచ్చే అవకాశాలే ఎక్కువన్న మాట వినిపిస్తోంది. ఇదెంత వరకు నిజమన్నది కాలమే సరైన సమాధానం ఇవ్వనుంది.

# విద్య ప్రసాదించిన ఐఐటీకి రూ.315 కోట్ల విరాళం

- మొదటి పేజి తరువాయి

అయిన ఐఐటీ బాంబేకి రూ.315 కోట్ల భూరి విరాళం ప్రకటించారు. నీలేకని గతంలోనూ ఐఐటీ బాంబేకి రూ.85 కోట్లు విరాళంగా ఇచ్చారు. ఇప్పుడు తాజాగా ఇచ్చిన మొత్తంతో కలిపి చూస్తే ఆయన విరాళం రూ.400 కోట్లకు చేరింది. దేశంలో ఓ పూర్వ విద్యార్థి ఒక విద్యా సంస్థకు ఇచ్చిన భారీ విరాళం ఇదే కావడం గమనార్హం.ప్రపంచస్థాయి సదుపాయాలు, పరిశోధన కోసం, ఐఐటీ బాంబేలో స్టార్టప్ ఎకోసిస్టమ్ ఏర్పాటు చేసేందుకు ఈ నిధులను వినియోగించనున్నారు. నీలేకని ఐఐటీ బాంబేలో 1973లో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ లో చేరారు. "ఐఐటీ బాంబే నా జీవితానికి మూలస్తంభం వంటిది. నా ప్రయాణానికి పునాది వేసింది. ఈ ప్రతిష్టాత్మక విద్యా సంస్థతో నా అనుబంధానానికి 50 ఏళ్లు. భవిష్యత్తు కోసం ఈ మొత్తాన్ని ఇస్తున్నందుకు గర్వపడుతున్నాను" అని నందన్ నీలేకని ప్రకటించారు.

# పూరీలో అంగరంగ వైభవంగా జగన్నాథుడి రథయాత్ర

ప్రఖ్యాత పూరీ జగన్నాథుడి రథయాత్ర మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. భారీ ఎత్తున భక్తులు తరలి వచ్చారు. భక్తుల రాక ఇంకా కొనసాగుతూనే ఉంది. సుమారు 10 లక్షల మంది భక్తులు హాజరవుతారని భావిస్తున్నట్టు శ్రీ జగన్నాథ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్య పరిపాలనా అధికారి రంజన్ కుమార్ దాస్ తెలిపారు. బలభద్ర, సుభద్ర, శ్రీ జగన్నాథుడి విగ్రహాలను శ్రీ గుండిచ ఆలయం వరకు రథ యాత్రతో తోడ్కొని వెళతారు. 12వ శతాబ్దం నాటి మందిరం ముందు ఉంచుతారు. భారీ సంఖ్యలో భక్తులు వస్తున్నందున 80 ప్లాటూన్ల బలగాలను మోహరించారు. ఒక్కో ప్లాటూన్ లో 30 మంది పోలీసులు ఉంటారు. సాగరతీరం కావడంతో తీరంలో కోస్ట్ గార్డ్ కు చెందిన హెలికాప్టర్ సైతం గస్తీ నిర్వహిస్తోంది. పూరీ రథయాత్ర నేపథ్యంలో 125 ప్రత్యేక రైళ్లను రైల్వే శాఖ నడుపుతోంది. పూరీ రథయాత్ర ప్రారంభానికి ముందు ఢిల్లీలోని హౌజ్ కాస్ లో ఉన్న జగన్నాథ్ మందిరం వద్ద రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రార్థనలు నిర్వహించారు. పూరీ రథయాత్ర సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. "ఈ పవిత్ర ఉత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా జగన్నాథ స్వామి మన జీవితాలను ఆరోగ్యం, సంతోషం, ఆధ్యాత్మిక భావనలతో నిండుగా ఉంచాలని కోరుకుంటున్నాను" అంటూ ప్రధాని ట్వీట్ చేశారు.

కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సైతం ప్రజలకు శుభాకాంక్షలు చెప్పారు. కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, ధర్మేంద్ర ప్రధాన్ పూరీ చేరుకున్నారు. పూరీ శంకరాచార్య స్వామి అయిన నిశ్చలానంద సరస్వతి ఆశీర్వాదం తీసుకున్నారు.

# రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో భారత్ ది తటస్థ వైఖరి కాదు

:ఏడాదిన్నరగా రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం కొనసాగుతున్న విషయం తెలిసిందే. చర్చల ద్వారానే శాంతి సాధ్యమని భారత్ ముందు నుంచీ చెబుతూనే ఉంది. అయితే పశ్చిమ దేశాలు మాత్రం భారత్ తటస్థ వైఖరి అవలంబిస్తోందంటూ విమర్శలు చేశాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా పర్యటనకు బయల్దేరే ముందు 'వాల్ స్ట్రీట్ జర్నల్'కు ప్రధాని ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఇందులో ఆయన మాట్లాడుతూ.. "మేం తటస్థ వైఖరి ప్రదర్శిస్తున్నామని కొంతమంది అన్నారు. కానీ మేం తటస్థం కాదు. శాంతి వైపు నిలబడుతున్నాం. దేశాల సార్వభౌమత్వాన్ని, అంతర్జాతీయ చట్టాలను ప్రతి దేశం గౌరవించాలి. దౌత్యపరమైన మార్గాలు, చర్చల ద్వారా వివాదాలను పరిష్కరించుకోవాలి. అంతేగానీ యుద్ధంతో కాదు" అని స్పష్టం చేశారు. సమస్య పరిష్కారం కోసం రష్యా, ఉక్రెయిన్ దేశాల అధినేతలు పుతిన్, జెలెన్స్కీతో తాను పలుమార్లు మాట్లాడినట్లు ప్రధాని గుర్తుచేశారు. "భారత్ తాను చేయగలిగినదంతా చేస్తోంది. ఘర్షణలను పరిష్కరించి ఇరు దేశాల మధ్య శాంతి, స్థిరత్వాన్ని తీసుకొచ్చేందుకు చేసే అన్ని ప్రయత్నాలను మేం సమర్థిస్తున్నాం" అని చెప్పారు. భారత్, చైనా మధ్య సంబంధాల గురించీ ప్రధాని ప్రస్తావించారు. ద్వైపాక్షిక బంధాలు నిలబడాలంటే.. సరిహద్దు ప్రాంతాల్లో శాంతియుత, నిశ్చలమైన పరిస్థితులు చాలా ముఖ్యమని మోదీ అన్నారు. "సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రత, వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవడంపై మాకు విశ్వాసం ఉంది. అదే సమయంలో, భారత్ తన గౌరవాన్ని, సార్వభౌమత్వాన్ని కాపాడుకునేందుకు సంసిద్ధంగా ఉంది" అని స్పష్టం చేశారు. భారత్, అమెరికా మధ్య బంధం మునుపటి కంటే మరింత బలంగా ఉందని ప్రధాని అన్నారు. ఇరు దేశాల నేతల మధ్య అమితమైన విశ్వాసం ఉందన్నారు. "మేం ఏ దేశ స్థానాన్నీ భర్తీ చేయాలనుకోవట్లేదు. కేవలం ప్రపంచంలో మేం సరైన స్థానాన్ని దక్కించుకోవాలని మాత్రమే కోరుకుంటున్నాం" అని మోదీ వివరించారు.

## ఒకే డాక్టర్ పేరుపై 83 ఆసుపత్రుల రిజిస్ట్రేషన్..

# యూపీలో వెలుగులోకి స్కామ్

ఉత్తరప్రదేశ్ లో వైద్యుల పేరిట సాగుతున్న పెద్ద స్కామ్ వెలుగులోకి వచ్చింది. ఒక్కో డాక్టర్ పేరుపై పదుల సంఖ్యలో ఆసుపత్రులు నడుస్తున్నట్టు అక్కడి అధికారుల దృష్టికి వచ్చింది. ఒకే డాక్టర్ పై మీరట్, కాన్పూర్ తదితర ప్రాంతాల్లో 83 ఆసుపత్రులు ఉన్నట్టు గుర్తించారు. రాష్ట్రవ్యాప్తంగా హాస్పిటళ్లు, క్లినిక్ ల లైసెన్స్ ల రెన్యువల్ సందర్భంగా అక్రమాలు వెలుగు చూశాయి. ఆగ్రా, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో 449 ఆసుపత్రులు, క్లినిక్ లు 15 మంది డాక్టర్ల పేరుపై నిర్వహిస్తున్నట్టు తెలుసుకున్నారు. దీంతో సంబంధిత వైద్యులకు నోటీసులు జారీ చేశారు. వారి నుంచి స్పందన వచ్చిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోనున్నారు. వైద్యులు కాని వారు, వైద్యుల పేరిట లైసెన్స్ తీసుకుని ఆసుపత్రులు, క్లినిక్ లు, పాథాలజీ ల్యాబ్ లను నిర్వహిస్తున్నట్టు విస్వసనీయ వర్గాలు వెల్లడించాయి. రెన్యువల్ ను ఆన్ లైన్ ద్వారానే చేసుకోవాలంటూ సర్కారు తీసుకొచ్చిన ఆదేశాలతో ఈ అక్రమాలు బయటపడ్డాయి. రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు శిక్షణ పొందిన పారామెడికల్ సిబ్బంది వివరాలను కూడా సమర్పించలేదు. పడకల సమాచారం కూడా మోసపూరితమేనని అధికారులు అనుమానిస్తున్నారు.

# జూపల్లి, పొంగులేటిని కలవనున్న రేవంత్ రెడ్డి

- మొదటి పేజి తరువాయి

ఈ విషయమై ఇప్పటికే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన అనుచరులకు సమాచారం ఇచ్చినట్లుగా తెలుస్తోంది. కాగా, పొంగులేటి, జూపల్లిలను బీఆర్ఎస్ బహిష్కరించిన అనంతరం వారు బీజేపీలోకి వెళ్తారని.. కాదు కాంగ్రెస్ పార్టీలో చేరుతారనే ఊహాగానాలు వచ్చాయి. ప్రారంభంలో బీజేపీ వైపు మొగ్గు చూపినట్లుగా కనిపించింది. వారితో బీజేపీ నేత ఈటల రాజేందర్ కూడా చర్చలు జరిపారు. అయితే ఖమ్మం జిల్లాలో బీజేపీకి అంతగా పట్టు లేకపోవడంతో పొంగులేటి కాంగ్రెస్ దిశగా చూస్తున్నట్లుగా కనిపిస్తోంది. కొంత కాలం క్రితం ఈటల చేసిన వ్యాఖ్యలు కూడా దీనిని ధ్రువీకరిస్తున్నాయి. ఇక జూపల్లి గతంలో కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం ఉన్నారు. పొంగులేటితో పాటు జూపల్లి కాంగ్రెస్ లో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రేవంత్ వారితో భేటీ కానున్నారని సమాచారం.

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే దళితులపై దాడులు

- దళిత రిటైర్డ్ ఎంపీడీఓ హత్య ను ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలి.
- ఎమ్మార్పీఎస్ నాయకులు బొడ్డు. నవీన్ మాదిగ...

**బచ్చన్నపేట మండల శుభ తెలంగాణ :** బచ్చన్నపేట మండలం పొచ్చన్నపేట గ్రామానికి చెందిన నల్ల. రామకృష్ణ కొద్ది రోజుల క్రితం హత్య గావించటం చాలా దారుణం మరి ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం వల్ల మాత్రమే దళితుల మీద దాడులు, హత్యలు జరుగుతున్నాయి.ఒక్క ఉన్నత విద్యావంతుడు మరియు ఉన్నత స్థాయి ఉద్యోగం చేసి రిటైర్డ్ అయిన కూడా ఎల్లప్పుడూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజలను చైతన్యం చేస్తూ ఉండే వ్యక్తులకు ఈరోజు రక్షణ లేకపోతే ఇక సామాన్య ప్రజల రక్షణ ఎలా అనేది ఆలోచించాల్సిన విషయం.ఇకనైనా ప్రభుత్వం విచారణను వేగవంతం చేయాలి. సిట్టింగ్ జడ్జి నియమించి కేసును పూర్తి స్థాయిలో విచారణ చేసి ఎంతటి వారినైనా విడిచిపెట్టకుండా కఠిన శిక్ష అమలు చేసినప్పుడు మాత్రమే ప్రభుత్వం పట్ల ప్రజలకు విశ్వాసం ఉంటుందన్నారు. అదే విధంగా హత్యకు ప్రభుత్వం నైతిక బాధ్యత వహిస్తూ కుటుంబానికి కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

# విద్యా దినోత్సవం రోజున డిజిటల్ తరగతులు ప్రారంభోత్సవం.



**మహబూబాబాద్ శుభ తెలంగాణ :**విద్యా దినోత్సవాన్నిపురస్కరించుకొని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల బాలురు గూడూరు నందు జాతీయ పతాకాన్ని పొడెం. కాంతారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రాదేశిక వర్గ సభ్యులు శ్రీమతి. సుచిత్ర, జిల్లా కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్. ఖాసిం , మండల ప్రాదేశిక సభ్యులు శ్రీమతి. నూకల రాధిక సురేందర్, కత్తి. స్వామి, సర్పంచ్ నునవత్. రమేష్ ,పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పసునూరి. రత్నం మరియు మండల అభివృద్ధి అధికారిణి రోజారాణి గారు ప్రత్యేక అతిథిగా పాఠశాల కు హాజరైనారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది హరిశంకర్ ,సునీత, శరత్ బాబు, శ్రీనివాస్ , శ్రీధర్, అనిల్ కుమార్, కల్యాణి, యాకలక్ష్మి, సులోచన, నిర్మల, సంధ్యారాణి, అరుణ పాల్గొన్నారు.జెండా కార్యక్రమం అనంతరం పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం చే ఏర్పాటు చేయబడిన " డిజిటల్ తరగతులకు సంబందించిన మూడు టి. వి ప్యానెల్స్ మరియు డిజిటల్ తరగతులు అతిథులుగా హాజరైన వారందరిచేత ప్రారంభం చేయించనైనది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాహక్కు చట్టం క్రింద ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న అన్ని వసతులను వినియోగించుకొని నాణ్యమైన విద్యను పొందాలని కోరారు. ప్రస్తుతం పాఠశాలలో ఏర్పాటు చేసిన సాంకేతిక పరిజ్ఞానంతో విద్యా సామర్థ్యాన్ని పెంచు కోవాలని సూచించారు. అదేవిధంగా ఉపాధ్యాయులు కూడా ప్రస్తుత పరిస్థితుల్లో వస్తున్న సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు , స్కూల్ యూనిఫామ్ ను అందజేశారు.ద

# అదను దాట లేదు, ఆందోళన వద్దు

ఏవో రాకేష్ .

**మహబూబాబాద్ శుభ తెలంగాణ :**ఈ సంవత్సరము, వానాకాలములో సాధారణ వర్షపాతము నమోదు కావచ్చని, వాతావరణ శాఖ వారు ప్రకటించారని ఏవో రాకేష్ తెలిపారు.కేరళను జూన్ 1వ తేదీన తాకవలసిన ఋతుపవనాలు ఈ సారి 8వ తేదీన తాకినాయి. అయితే, ఈ సమయంలో గుజరాత్ తీరంలో ఏర్పడిన తుఫానుల వలన మన రాష్ట్రంలోకి ఇప్పటివరకు ఋతుపవనాలు ప్రవేశించలేదు. కాని రెండు మూడు రోజులలో వర్షాలు పడతాయని వాతావరణ శాఖ వారు తెలియజేస్తున్నారు. వివిధ పంటలను విత్తుకోవడానికి సమయం దాటిపోలేదు. కాబట్టి రైతులు ఆందోళన చెందవలసిన అవసరము లేదు.

పంటల వారిగా, వారు రైతులకు ఇస్తున్న సలహాలు

**వరి:**

ఇప్పుడు నార్లు పోసుకోవాలనుకునే రైతులు కేవలము స్వల్పకాలిక (125 రోజుల కన్నా తక్కువ) వరి రకాలను మాత్రమే విత్తుకోవాలి.

నేరుగా విత్తు పద్ధతులపై (దమ్ముచేసి లేదా దమ్ము చేయకుండా) రైతాంగం శ్రద్ధ వహించాలి

**ప్రత్తి:**

జూలై 20వ తేదీ వరకు విత్తుకోవచ్చు.

తేలిక నేలల్లో 50-60 మి.మీ., బరువు నేలల్లో 60-75 మి.మీ. వర్షపాతము నమోదు అయిన తర్వాత మాత్రమే ప్రత్తిని విత్తుకోవాలి.

ప్రత్తిలో అంతర పంటగా కంది మంచి లాభాలు ఇస్తుంది. కాబట్టి అంతర పంటల సాగు చేపట్టాలి.

కంది పంటను పెసర, మినుము, వేరుశనగ, ప్రత్తి, ఆముదము మరియు ఇతర పంటలతో అంతర పంటగా విత్తుకోవచ్చు. ్ర సరైన యాజమాన్య పద్ధతులు చేపట్టడం ద్వారా ఆగష్టు 15 వరకు కందిని విత్తుకోవచ్చని రైతాంగం గుర్తుంచుకోవాలి.

**సోయాచిక్కుడు:**

జూన్ నెల చివరి వరకు విత్తుకోవచ్చు. సరైన సస్యరక్షణ చర్యలు చేపట్టి జూలై మొదటి వారము వరకు కూడా సోయాలో మంచి దిగుబడులు సాధించవచ్చు.

**మొక్కజొన్న:**

జూలై 15 వరకు మొక్కజొన్నను విత్తుకోవచ్చు.

నీటి ఎద్దడిని మొక్కజొన్న తట్టుకోలేదు. కాబట్టి, బోదె మరియు సాళ్ళ పద్ధతి ఆచరించడం ద్వారా పంటకు ఎక్కువ కాలం తేమ అందుబాటులో ఉంచవచ్చు.

**పెసర, మినుము:**

జూలై 15 వరకు విత్తుకోదగ్గ పంటలు

సరైన మొక్కల సంఖ్యను పాటించడం ద్వారా ఆశించిన దిగుబడులు పొందవచ్చు.

ఇతర ఆరుతడి పంటలైన ఆముదాలు, ప్రొద్దుతిరుగుడు, ఉలువలు జూలై 31 వరకు రైతాంగం సాగు చేసుకోవచ్చు. కాబట్టి ఆందోళన పడవలసిన అవసరం లేదనీ ఏవో రాకేష్ తెలిపారు.

# బాల్కొండలో ఘనంగా విద్యా దినోత్సవం



**శుభ తెలంగాణ :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం బాల్కొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 19వ రోజు విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ భూస సునీత-నరహరి ఎంపీపీ లావణ్య-లింగాగౌడ్,ఉపసర్పంచ్ షేక్ వాహబ్,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ విద్యారంగానికి పెద్ద పీట వేశారని మంత్రి ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వ పాఠశాలకు అదనపు తరగతి గదులు మంజూరు చేశారని, తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం,స్టడీ మెటీరియల్ బుక్స్,నోట్ బుక్స్,కంప్యూటర్స్,మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం లాంటి ఎన్నో అభివృద్ధి పనులు పాఠశాలలో జరుగాయని వారు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్,దుస్తులు పంపిణీ చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు నృత్యాలు చేశారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రజినీకాంత్ రెడ్డి,మాజీ సర్పంచ్ తౌటు గంగాధర్, ఎస్ఎంసి చైర్మన్ అర్కరి కిషన్,వార్డు సభ్యులు పుప్పాల లావణ్య-విద్యా సాగర్,పిళ్లేండ్ల శివప్రసాద్,గాండ్ల రాజేష్,బాద్గుణ రంజీత్ యాదవ్,అక్తరి బేగం,మాజీ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ ఇఫ్తాకరోద్దీన్,జూనియర్ అసిస్టెంట్ ప్రభాకర్, ఎస్ఎంసి కమిటీ సభ్యులు తొగటి మురళీ, పూర్వ విద్యార్థి, సింధుల రాజేందర్, ఐకెపి సీసీ విజయలక్ష్మి,ఐకేపీ సిఏలు, ఎఫ్ ఏ సురేష్,అంగన్వాడీ టీచర్లు,విద్యార్థులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మె ల్యే



**శుభ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జుక్కల్ ఎమ్మెల్యే హనుమంత్ సింధు చేతుల మీదుగా లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవారి పట్ల మన సీఎం కేసీఆర్ ఎల్లప్పుడూ కన్ను ఉంచుతూ ఆదుకుంటాడని ప్రజల కోసమే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిరుపేద కుటుంబాలను అభివృద్ధి పరచడం కోసం ఎల్లప్పుడూ వెన్నంటే ఉంటారని పేదరికంలో బాధపడుతున్న కుటుంబాలను చూసి ఏ ఒక్కరు కూడా ఆడబిడ్డ పెళ్లిళ్లు చేయడానికి బాధపడకూడదని ఆలోచన చేసి కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ అనే పథకం ద్వారా పెళ్లి చేయడానికి లక్ష 116 రూపాయలు అందిస్తున్న గంట మన సీఎం కేసీఆర్ దేనని వారు అన్నారు ఈ రకంగా ఎల్లప్పుడూ ప్రజల మనిషినని రైతు బాంధవుడు అని రైతు శ్రేయస్సును మనిషి అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కవితలు జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి వైసీపీ లక్ష్మారెడ్డి మరియు పిట్లం ఎమ్మార్వో రామ్మోహన్రావు ఎంపీడీవో వెంకటేశ్వర్లు మరియు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ కు ఘన స్వాగతం పలికిన వంగేటి లక్ష్మారెడ్డి



**ఇబ్రహీంపట్నం శుభ తెలంగాణ :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు మహేశ్వరం మండలంలోని తుమ్మలూరు గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా కెసిఆర్ విచ్చేసిన సందర్భంగా జిల్లా రైతుబంధు అధ్యక్షుడు వంగవీటి లక్ష్మారెడ్డి పుష్పగుచ్చంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడుతూ దేశంలోని తెలంగాణ రైతంగం నెంబర్ వన్ స్థానంలో నిలిపిన ఘనత కేసీఆర్. రైతులకు అనేక సంక్షేమ పథకాలు అందించడం, రైతుబంధు పథకం అనేది చాలా గొప్ప పథకం. రైతుబంధు వలన రైతులకు ఎంతో ఆసరాగా నిలుస్తుందని అన్నారు.

# తెలంగాణ జర్నలిస్ట్ మిత్రులందరికీ నమస్కారం.

## టీప జేఎఫ్ తరఫున మీ అందరికీ ఒక విన్నపం...



**హైదరాబాద్,జూన్ 20,(శుభ తెలంగాణ)**తెలంగాణ రాష్ట్రంలో నికార్సైన జర్నలిస్టులతో పాటు నిజాన్ని నిర్భయంగా ప్రజల ముందు ఉంచుతున్న విలేకరులకు తెలంగాణ ఆల్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తరపున నేనొక విన్నపం చేస్తున్నాను. గత 30 సంవత్సరాలుగా జర్నలిస్టులు రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఎలాంటి లబ్ధి పొందకుండా, సంస్థలు జీతభత్యాలు ఇవ్వకుండా విలేకరులు ప్రజల సమాచారాన్ని ప్రభుత్వ సమాచారాన్ని ప్రజలకు వారధిగా అందజేస్తున్నారు. అయితే తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కానీ, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కానీ ఇవ్వకుండా కేసీఆర్ ప్రభుత్వం కాలయాపన చేస్తున్నది. అయితే తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడిన జర్నలిస్టులకు తప్ప అన్ని సంఘాలకు న్యాయం చేసిన తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జర్నలిస్టులను మరిచిపోవడం బాధాకరమైన విషయం. గతంలో జర్నలిస్టుల కోసం ఒకే యూనియన్ ఉన్న క్రమంలో తెలంగాణ విడిపోయే దశలో ప్రస్తుత ముఖ్యమంత్రి రెండు యూనియన్లుగా చీల్చి జర్నలిస్టులను విడదీయడం అత్యంత హేయమైన విషయముగా భావిస్తున్నాను. రాష్ట్రంలో ప్రస్తుతం నాలుగు యూనియన్లు పనిచేస్తున్న.. క్రమంలో అనేక పోడుదోడుకులు ఎదుర్కొంటున్న యూనియన్లకు భిన్నంగా తెలంగాణ ఆల్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ జర్నలిస్టుల సంక్షేమం కోసం పోరాటాలు చేస్తూ ముందుకు వెళుతున్నది. మిత్రులంతా జర్నలిస్టుల సమస్యల కోసం పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అనే విషయంగా మా యూనియన్ అన్ని విధాలుగా జర్నలిస్టుల సంక్షేమం కోసం ముందుకు వస్తున్నది మిత్రులారా ఈ ప్రభుత్వంలో జర్నలిస్టులకు ఎలాంటి న్యాయం చేకూరలేదు అనే విషయం మా యూనియన్ కు తెలిసి వచ్చింది. అందుకని మేము మా యూనియన్ తరపున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు ఉదృతం చేస్తూ గ్రామీణ ప్రాంత విలేకరులతోపాటు, పట్టణ ప్రాంత విలేకరులకు ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ప్రభుత్వ మెడలు వంచి మేము జర్నలిస్టుల కోసం, ఇళ్ల స్థలాల కోసం పాటుపడతామని హామీ ఇస్తున్నాం . ఇది నా వ్యక్తిగత విషయం కాదు తెలంగాణలో ఉన్న అందరూ జర్నలిస్టుల విషయమని తెలియజేస్తున్నాను. నేను రాష్ట్ర అధ్యక్షుడిగా ఈ ప్రకటన చేస్తున్నాను . గ్రామీణ ప్రాంత విలేకరులు ఎన్నో బాధలను, ఎన్నో కుటుంబ సమస్యలను ఎదుర్కొంటూ వారి వృత్తిని వారు నిర్వర్తిస్తున్నారు. వారి చిరకాల కోరిక ఇళ్ల స్థలం కావడం వరకే. ఇప్పటికైనా జర్నలిస్టులంతా ఏకతాటిపై నిలబడి గ్రామీణ ప్రాంత విలేకరులతోపాటు, పట్టణ ప్రాంత విలేకరులు ఐకమత్యంగా ఉంటూ ఇళ్ల స్థలాలను సాధించుకునే దిశగా మా తెలంగాణ ఆల్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పోరాడుతుందని తెలిపారు.

# వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



**చిలకలూరిపేట శుభ తెలంగాణ :**ఈ నెల 24న తేదీన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు విడదల రజిని జన్మదినాన్ని పురస్కరించుకుని చిలకలూరిపేట పట్టణంలోని ప్రశాంతి వృద్ధాశ్రమంలో పట్టణ వైసీపీ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన 15వ ఆర్థిక సంఘం సభ్యులు కొట్య నాయక్,కౌన్సిలర్ పార్వతి,బండారు జయ,సాపా.సైదావలి, యదాల సుజాత,రావికింద సాంబశివరావు,శొంఠి శ్రీను,మోష,ప్రసాద్,అంజిరెడ్డి మరియు పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# చనిపోయిన జూపూడి రోసిబాబు కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ప్రత్తిపాటి ఫౌండేషన్



**చిలకలూరిపేట శుభ తెలంగాణ :** చిలకలూరిపేట రూరల్ మండలం, మురికిపూడి గ్రామంలో అనారోగ్యం కారణంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు జూపూడి రోసిబాబు మృతి చెందడం జరిగినది. ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట రూరల్ మండలం అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్ , గ్రామ ప్రెసిడెంట్ చెన్నుపాటి నాగరాజు, పార్టీ సీనియర్ నాయకులు జిగురుపాటి రాజబాబు, మిరియాల తిరుపతయ్య, షేక్ బాషా, గుంజి వాసు, రావువారి రమేష్, కామినేని హనుమంతరావు, ఉయ్యాల గోవింద్, నరేష్ కనిగంటి, షేక్ బాజీ బాబా, జూపూడి సురేష్, కుల్లి బలరాం తదితరులు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలు

భాగంగా నేడు మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం పెద్దవంగర మండలం గంట్లకుంట గ్రామంలో రామచంద్రు తండాలో హెల్త్ సబ్ సెంటర్ మరియు ప్రాథమికొన్నత పాఠశాలను ప్రారంభించారు.




**శుభ తెలంగాణ :** రామచంద్రు తండా గ్రామపంచాయతీ కార్యాలయం ప్రారంభించిన రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు, %వీూ% ఈదురు రాజేశ్వరి, %గ్రీుజ% శ్రీరాం జ్యోతిర్మయి, మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, సర్పంచ్ జాటోత్ చిలుకమ్మ హేమని, %వీుజ% బానోత్ రవీందర్ మరియు బొమ్మకల్లు సర్పంచ్ కేతిరెడ్డి దీపిక సోమనర్సింహా రెడ్డి, పోచారం సర్పంచ్ నూనావత్ లక్ష్మి బాలు మరియు వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం





**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కొప్పు సుకన్య భాష ఆధ్వర్యంలో యాచారం మండలం ప్రజా పరిషత్ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశం సాదాసీదాగా జరిగింది. ఈ సమావేశంలో గ్రామాల్లోని సమస్యలు అభివృద్ధిపై చర్చించేందుకు అవకాశమున్న పూర్తిస్థాయిలో హాజరు కాలేకపోయినా ప్రజాప్రతినిధులు. అధికారులు ప్రగతి నివేదికను చదివి వినిపించారు . అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులతో సమన్యాయం చేసుకుంటూ మండల అభివృద్ధికి పాటు పడాలని కోరారు. పలు శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. సమావేశం ప్రారంభయ్యాక కూడా అధికారుల ప్రజా ప్రతినిధుల రాక కొనసాగింది. సభకు ఎవరు రాకపోవడంతో గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకు రాలేదు. దీంతో సమావేశం గంటన్నరలోని ముగిసింది. సభలో మంతన్ గౌరెల్లి ఎంపీటీసీ జ్యోతి అరవింద్ నాయక్ ఇటీవల వడగండ్ల వాన వలన నష్టపోయిన బాధితులకు నష్టపరిహారం అందజేయాలని నేలపై కూర్చొని నిరసన తెలిపారు ఈ సందర్భంగా ఎంపిటిసి మాట్లాడుతూ వడగండ్ల వాన వలన గ్రామంలో తీవ్రంగా పంట నష్టం జరిగిందని రేకుల ఇండ్లు కూలిపోయాయని అధికారులు వచ్చి నష్టపరిహారం అందజేస్తానని హామీ ఇచ్చారు. కానీ నేటికీ కొంతమందికి ఆ నష్టపరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు నష్టపోయిన బాధితులు అందరికీ నష్టపరిహారం ఇవ్వాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీపీకి అందజేశారు వెంటనే ఎమ్మార్వో సూచరిత స్పందిస్తూ ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని అర్హులైన వారందరికీ నష్టపరిహారం అందజేస్తామని ఇప్పటికే కొంతమంది బాధితులకు నష్టపరిహారం అందజేశామని మిగిలిన వారికి కూడా నష్ట పరిహారం అందుతుందని అన్నారు. ఎంపిటిసి శారద మాట్లాడుతూ విద్యుత్ సమస్యలపై విద్యుత్ అధికారులను ప్రతి సమావేశంలో ఎన్నిసార్లు అధికారులకు వివరించిన చూసి చూడనట్లు వదిలేయడం కాకుండా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య ఎంపీటీసీలు రజిత రాజు నాయక్, తాండ్ర లక్ష్మమ్మ, దేరంగుల శారద శంకర్, సర్పంచులు ఉదయశ్రీ రవీందర్ రెడ్డి, అరుణ పాండురంగారెడ్డి, పెద్దయ్య లిక్కి సరిత పాండురంగారెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎమ్మార్వో సుచరిత వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉమ్మడి బాల్కొండ మండలంలో ఘనంగా విద్యా దినోత్సవం



**శుభ తెలంగాణ** :తెలంగాణ రాష్ట్ర విద్యారంగంలో గత పదేళ్లలో సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్ తో కలిసి నాగాపూర్ ప్రాథమికొన్నత పాఠశాల, జలాల్ పూర్ ప్రాథమిక పాఠశాలల్లో మంగళవారం జరిగిన విద్యా దినోత్సవం వేడుకలలో పాల్గొని విద్యార్థులకు ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన రాగిజావా,యునీఫామ్స్, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత రాత పుస్తకాలను స్థానిక సర్పంచ్లు పెంటు పెద్ద లింబన్న, గడ్చాందా కల్పన–అనిల్ , ఎంపీటీసీలు ఎంబరి పెద్ద నారాయణ, గంగారాం ప్రజా ప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాల నుంచి కళాశాల వరకు అన్ని యాజమాన్య విద్యాసంస్థల్లో సభలు,సమావేశాలను నిర్వహించి తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిని. ప్రజాప్రతినిధులు ప్రధానోపాధ్యాయులు వివరించారు . ప్రస్తుతం సర్కారు పాఠశాలలకు సకల హంగులు కల్పించే లక్ష్యంతో చేపట్టిన 'మన ఊరు %--% మన బడి' కింద సకల వసతులతో ఆధునికీకరించిన ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చడం జరిగిందనీ మండల అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్ తెలిపారు . తొలి విడతలో నాగాపూర్,జలాల్ పూర్,బోదేపల్లి స్కూళ్లను 12 అంశాలను ప్రాతిపదికగా తీసుకొని అభివృద్ధి చేయడం జరిగిందనీ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీర్చిదిద్దుతుందనీ చెప్పారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గ్రంథాలయాలను, డిజిటల్ క్లాస్ రూమ్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందనీ బాల్కొండ,వన్నెల్ బి,ముప్కాల్,రెంజర్ల, సావెల్, పోచంపాడ్ ఉన్నత పాఠశాలలో మండలానికి 2 పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగిందనీ , కస్తూరిభా పాఠశాలలు బాల్కొండ,ముప్కాల్ , మెండోరా మహాత్మా జ్యోతిబాపూలే,మైనారిటీ,తెలంగాణ మోడల్ స్కూల్,రెసిడెన్షియల్ పాఠశాలలో కళాశాల విద్య ప్రభుత్వం ఏర్పాటు చేసిందనీ విద్యారంగంలో గణనీయమైన ప్రగతిని ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు , మంత్రి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యాభివృద్ధి జరిగిందనీ మండల విద్యాశాఖాధికారి బట్టు రాజేశ్వర్ తెలిపారు.

## ముప్కాల్ లో ఉరి వేసుకొని మహిళా ఆత్మహత్య




**శుభ తెలంగాణ** :నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండల కేంద్రంలో కుటుంబ కలహాలతో మంగళవారం మహిళ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని ముప్కాల్ ఎస్ఐ భాస్కరాచారి తెలిపారు. మండల కేంద్రానికి చెందిన పన్నీరు రేవతి (37) తన భర్త కిషన్ తో డబ్బుల విషయమై గొడవ పెట్టుకుని మనస్థాపానికి గురై మంగళవారం తెల్లవారుజామున ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతురాలు రేవతి తండ్రి కమ్మం ఎల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ. భాస్కరాచారి తెలిపారు.


## నందివనపర్తి పాఠశాలలో తెలంగాణ విద్యా దినోత్సవం



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా యాచారం మండలం నందివనపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంగళవారం నాడు ఘనంగా విద్యా దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ అమర వీరుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధనకు ఎంతో మంది తమ ప్రాణాలను పణంగా పెట్టారన్నారు. అమరుల త్యాగ ఫలితమే నేటి తెలంగాణ అన్నారు. తెలంగాణ అమర వీరుల త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకుని విద్యలో రాణించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థులకు పాఠశాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తమ శాయశక్తుల కృషిచేస్తామన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమావత్ కిషన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద పిల్లల విద్య కోసం మధ్యాహ్న బోజన పథకం, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ అందజేశారు. మన ఊరు మన బడి పథకం ద్వారా పాఠశాలలు అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుదన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. అంతకుముందు గ్రామంలో విద్యార్థులతో భారీ ర్యాలీ తీశారు. అతిథులు పాఠశాల ఆవరణలో చెట్లను నాటారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్ పర్సన్ సామ వాసవి వెంకటేష్,వార్డు సభ్యులు బండి ఉమారాణి అలెగ్జాండర్ తెలగమల్ల అనిత రవి, ఓరుగంటి రాధిక శేఖర్, పంచాయతీ కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జంగయ్య,బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ సభ్యులు రవీందర్ రెడ్డి, కారోబార్ నూకం మహేందర్, కో ఆప్షన్ సభ్యులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## నేతన్నకు చేయూత...

తెలంగాణ టూరిజం పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త...




**ఎల్బీనగర్ శుభ తెలంగాణ** : ఎల్బినగర్ నియోజకవర్గ పరిధిలోని సరూర్ నగర్,కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రాం భవన్ లో రాష్ట్ర కార్మిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర 10 వ వార్షిక మహాసభ కార్యక్రమనికి ముఖ్యఅతిథిలుగా ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్, ఐవిఎఫ్ – ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎన్. సాల్వా చారి, ప్రధాన కార్యదర్శి కె. సంతోష్ కుమార్, కోశాధికారి వి. ప్రవీణ్ కుమార్, ప్రశాంత్, పాషా, పృధ్వి,కార్మిక సంఘాల నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు,ఆర్యవైశ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## రచ్చబండ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజయ్య.



**ధర్మసాగర్ శుభ తెలంగాణ** :హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలో స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య పర్యటించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య గ్రామ ప్రజలతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించారు గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ ను సద్వినియోగం చేసుకోవాలి.

- టిపిసిసి సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్.

**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ** :రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ ను సద్వినియోగం చేసుకోవాలని టిపిసిసి సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ అన్నారు. మంగళవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో తిరుమల గార్డెన్లో తొర్రూరు కాంగ్రెస్ మండల అధ్యక్షులు జక్కుల రామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మూడు మండలాలకు సంబంధించిన యువతకు పార్టీ కార్యకర్తలకు రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ పై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ యువతకు ఉప యోగపడే పరికరాల ను అందజేయడమే లక్ష్యంగా ఈ రాజీవ్ గాంధీ ఆన్లైన్ తీసిన ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ పరీక్షలో 16 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు యువతి యువకులు పాల్గొనవచ్చు అని అన్నారు. ఈ క్విజ్లో నియో జకవర్గానికి ఒక ఒక మహిళకు స్కూటీ బంపర్ ప్రైస్ గా అందజేయడం జరుగుతుందని.. లాప్టాప్, స్మార్ట్ ఫోన్, ట్యాబ్ ను ఒకటి రెండు మూడవ బహుమతులుగా అందజేయడం జరుగుతుందని.. పది స్మార్ట్ వాచీలు 10 ఇయర్ ప్యాడ్లు 10 హార్డ్ డ్రైవ్లు 10 పవర్ బ్యాంకులు కూడా అందజేస్తామని తెలిపారు. ఈ బహుమతులు నియోజకవర్గ లెవెల్ లో ఉంటాయని.. ఈ పరీక్షలో టాప్ మహిళలకు సోనియా గాంధీ చేతుల మీదుగా స్కూటీ పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా కంకణ బదులు కావాలని అన్నారు. కర్ణాటక ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో కార్యకర్తల్లో నూతన ఉత్తేజం పెంపొందిందని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కానీ పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్ రావు మాత్రం ఓడించి మన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఒకవేళ ఎర్రబెల్లి దయాకర్ రావు గెలిచిన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా కూడా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలు మారడానికి వెనుకడబడని కావున ఎర్రబెల్లి దయాకర్ రావులు ఓడించి కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ తొర్రూరు అధ్యక్షులు హమ్యు నాయక్, పెద్ద వంగర మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దసాని సురేష్, రాయపర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రభాకర్, స్థానిక కౌన్సిలర్ భూసాని రాము, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు బడులోనే చక్కనైన విద్య -సయ్యద్ యూసుఫ్



**శుభ తెలంగాణ :**తెలంగాణ దశాబ్ది ఉత్సవాల భాగంగా నేడు విద్యా దినోత్సవం గ్రామ పంచాయతీలోని స్థానిక స్కూల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించటం నిర్వహించారు విద్యార్థులకు నాణ్యమైన దుస్తులను పాఠ్యపుస్తకాలను మరియు నోటు పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు సకాలంలో తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు కావలసిన పాఠ్య పుస్తకాలు స్కూల్ యూనిఫామ్ మంచి ఆహారం కార్యక్రమం ఇటువంటి మరెన్నో విద్యార్థులకు మంచి చేయాలని ఉద్దేశంతోనే సీఎం కేసీఆర్ గారికి సాధ్యమని మెదక్ జిల్లా కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ యూసుఫ్ అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సయ్యద్ ఆబేదా బేగం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గయ్య పంచాయతీ సెక్రటరీ రమేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మల్లేశం మొగులయ్య నారాయణ లు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com